

# నవభూమి వరంగల్

అనుబంధం

20 మార్చి ,2025 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక

# ఏర్పాట్లు చేయాలి





**మహబూబాబాద్ టౌన్ మార్చి 19, నవభూమి:** జిల్లాలో వాతావరణ మార్పులకు అనుగుణంగా వేసవికాలం దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీర బ్రహ్మాచారి లతో కలిసి జిల్లా స్థాయి వాతావరణ మార్పుల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తీవ్రమైన ఎండల దృష్ట్యా ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ వడదెబ్బ నుంచి రక్షణకు పూర్తి అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిపల్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు వంటి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే కార్మికులకు పని సమయాల్లో మార్పులు చేసి, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.పశుసంవర్ధక శాఖ అధికారులు పశు సంపదను ఎండ ప్రభావం నుంచి రక్షించే చర్యలు తీసుకోవాలని, అటవీ శాఖ అధికారులు అడవుల్లో అగ్నిప్రమాదాలను నివారించే ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఉదయం 11 గంటల లోపు వ్యవసాయ, మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర మందులను ముందుగా సిద్ధం చేసుకోవాలని వైద్య శాఖ సిబ్బందికి సూచించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, జనసందోహ ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేసి ఎండదెబ్బ వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల నివేదికను ప్రతినిత్యం సంబంధిత సిబ్బందికి తెలియజేయాలని ఆదేశించారు.సమావేశం అనంతరం ఎండదెబ్బ నివారణ చర్యలపై అవగాహన కల్పించే కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, ఉద్యానవ శాఖ అధికారి మరియన్న, ఉప వైద్యాధికారి డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత




## మందకృష్ణ చిత్రపటానికి

# పాలాభిషేకం

### ◆ టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు

**మంగపేట,మార్చి18(నవభూమి):** తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల బిల్లు ఏకగ్రీవంగా స్వాగతిస్తూన్నం శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మంగపేట మండలంలోనికి తెలంగాణ సెంటర్లో బుధవారం పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది అలాగే మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాదిగ అమరవీరులకు నివాళు లర్పించి వారికి జోహార్లు తెలియజేయడం జరిగింది అలాగే పెద్ద ఎత్తున బాణాసంచారాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి మా సంబరాలను ఇవ్వాలా వ్యక్తం చేసుకోవడం జరిగింది ప్రధానంగా ఎస్సి రిజర్వేషన్ అనేది మాదిగ బిడ్డల 70 ఏళ్ల కళ అందువల్ల 30 సంవత్సరాల నుండి పోరాటం చేసి ఇవాళ మేము వర్గీకరణ సాధించడం జరిగింది. ఇవాళ మాదిగ బిడ్డల కల నెరవేరడానికి కర్తా కర్మ క్రియ మందకృష్ణ మాదిగ అని మేము గర్వంగా చెప్పుకుంటాము తప్ప మరి ఎవరు కాదని స్పష్టంగా తెలియజేయడం జరిగింది 30 సంవత్సరాలుగా మందకృష్ణ మడమతిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వల్లనే ఈ వర్గీకరణ సాధించుకోవడం జరిగింది అని తెలియజేయడం జరిగింది తెలుగు రాష్ట్రాల్లో లోనే కాదు దేశంలోనే ప్రజలందరికీ తెలుసు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో దళితులకు రిజర్వేషన్లు గురించి చెప్పడం వల్లనే ప్రతి కులానికి రిజర్వేషన్ అందిన చరిత్ర అభినవ మందకృష్ణకు దక్కుతుందని మేము స్పష్టంగా తెలియజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాము అలాగే ఎస్సీ రిజర్వేషన్ ను మేము స్వాగతిస్తున్నాము కానీ దాంట్లో మేము కొన్ని లోపాలు సవరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగింది ఆ సమస్యను సవరించకుండా వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినారు అయినా కూడా మా యొక్క గొంతును వివిధ ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీలో వ్యక్తపరచడం జరిగింది దానికి తెలంగాణ ప్రభుత్వం ఏదో ఒక రోజు సమాధానం చెప్పి లోపాలు సవరించి వర్గీకరణ ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలని ఈరోజు మేము డిమాండ్ చేస్తున్నాము అలాగే ఈ యొక్క వర్గీకరణ ఫలాలను తొందరగా దళితులకు అందేలా చూడాలని మేము డిమాండ్ చేస్తున్నాము అలాగే ఈ వర్గీకరణ సహకరించిన రాజకీయ నాయకులకు ప్రజా సంఘాలకు విద్యార్థి సంఘాలకు ప్రజాస్వామ్య వాదులకు మరియు మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఈసంపల్లి సురేందర్ మాదిగ ఏం పెల్లి సమ్మయ్య మాదిగ గుగ్గిళ్ళ సురేష్ మాదిగ ఏం పెల్లి మల్లేష్ మాదిగ ఏం పెల్లి వీరస్వామి మాదిగ గాజర్ల రాజు మాదిగ లలిలి పెల్లి ముత్యాలు మాదిగ కేశవులు మాదిగ హరీష్ మాదిగ లలిలి పెల్లి కిరణ్ మాదిగ రాము మాదిగ లంజపల్లి చిన్న శీను మాదిగ లలిలి పెల్లి రవి మాదిగ పుల్లూరు తిరుపతి మాదిగ ఆదివాసి సంఘాలు తాటి నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అయ్యోరి యానయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముత్తినేని ఆదినారాయణ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మైపా లాలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### అంగన్వాడీ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 18** జనగామ మండలంలోని మరిగడి గ్రామ పంచాయతీ ఎంపీపీఎస్ పాఠశాల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం సందర్శించి, పర్యవేక్షించారు. ఈసందర్భంగా కేంద్రంలోని పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి చిన్నారులకు అందించే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూనాణ్యమైన కూరగాయలు,ఆకుకూరలతో శుచిరుచి కరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే వంట పాత్రలను తనిఖీ చేసి, కేంద్రంలోనూ ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలన్నారు..కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి, కొలత ప్రకారంగా గుడ్లు ఉండే విధంగా సరిచూసుకోవాలని, ప్రతిరోజూ చిన్నారులకు సక్రమంగా అందించాలన్నారు. అదే విధంగా పిల్లలతో కాసేపు సరదాగా గడుపుతూ. కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యాబోధనలు, రైమ్స్ ను కలెక్టర్ ఆలకించారు. ఈపర్యవేక్షణలో కలెక్టర్ వెంట జీసీడీఓ గౌసియా బేగం, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ

### మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

**కాటారం,మార్చి 19 నవభూమి ప్రదినిధి:**మాదిగ జాతి పితైన మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం కారణంగానే ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పేర్కొన్నాడు.తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కాటారం మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి స్వీట్లు తినిపించుకున్నారు. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్ లలో వెంటనే ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలని మంతెన చిరంజీవి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది మాదిగ జాతి గర్వించే శుభ పరిణామమని మాదిగలు, మాదిగ ఉప కులాల ప్రజలు సంబరాలు చేసుకోవాలని చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చంద్రగిరి అశోక్,మండల ఉపాధ్యక్షుడు మంతెన శ్రావణ్,మంతెన శ్రీనివాస్, కోలుగూరి రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి చేయూత

◆ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య




**పాలకుర్తి నవభూమి మార్చి 19** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో..మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య స్పందించి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా...మృతుడు గాదెపాక ఎల్లయ్య కుటుంబానికి:మండల కేంద్రంలోని ఎస్ .సి కాలనీ కి చెందిన గాదెపాక ఎల్లయ్య అనారోగ్యంతో ఈ నెల 9వ తేదీన మృతి చెందగా వారి కుల పెద్ద మనిషి గాదెపాక యాదగిరి అభ్యర్థన మేరకు..పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మంగళవారం ఎల్లయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి కుమారుడు గాదెపాక (రిజిస్టర్)సోమన్న కు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం వబాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు సునీత , సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె యాకయ్య, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, బురుక కుమార్, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, పసులాది ఐలయ్య, పసులాది ప్రశాంత్, గాదెపాక రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

### అర కొర నిధుల కేటాయింపులతో విద్యను

# మెరుగు పరచలేము: టిపిటిఎఫ్



**మహబూబాబాద్ టౌన్ మార్చి 19, నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి తగినంత నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు కుంచించుకుపోతున్నాయని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) నేతలు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన రెండో బడ్జెట్‌లో విద్యకు సరిపడా నిధులు కేటాయించలేదని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల కొరతపై అసంతృప్తి:తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక ప్రకారం, రాష్ట్రం వసతుల కల్పనలో దేశంలో 32వ స్థానంలో, నాణ్యమైన విద్య, బడుల నిర్వహణలో 27వ స్థానంలో ఉందని నేతలు తెలిపారు. అయితే, విద్యారంగాన్ని మెరుగుపరిచేలా తగిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని టిపిటిఎఫ్ ఆరోపించింది. బడ్జెట్‌లో పెరుగుదల స్వల్పమే:గత ఏడాది విద్యకు ?21,292 కోట్లు కేటాయించగా, ఈసారి 0.26 శాతం మాత్రమే పెంచి ?23,108 కోట్లుగా కేటాయించారని వివరించారు. ఇది మొత్తం బడ్జెట్ ?3,04,965 కోట్లలో 7.57 శాతమేనని, ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి ఈ మొత్తం సరిపోదని నేతలు పేర్కొన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు ప్రాధాన్యతలేమి:డిప్యూటీ సీఎం తన ప్రసంగంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌పై మాత్రమే ప్రస్తావించారని, కానీ రాష్ట్రంలోని 18,259 ప్రాథమిక పాఠశాలలు, 4,843 ఉన్నత పాఠశాలల పరిస్థితిని పట్టించుకోలేదని నేతలు దుయ్యబట్టారు. 662 గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు లేవని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నప్పటికీ, వాటి నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించలేదని, విద్యారంగ అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత కొరవడిందని బలాష్టి రమేష్,విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గింది: విద్యారంగ అభివృద్ధికి తగినంత నిధులు లేకపోవడం వల్ల పాఠశాలలు మూసివేయాల్సి వస్తోందని, ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

### రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాసం

# పథకాన్ని అమలు చేయాలి

◆ లేదంటే కొత్త రేషన్ కార్డును వారం రోజుల్లో మంజూరు చేయాలి

◆ బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్



**మంగపేట, మార్చి 19(నవభూమి):** ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించడంతో గత పది సంవత్సరాల కాలంలో పెళ్లిళ్లు అయిన యువత కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నారు అయితే వారి తల్లిదండ్రులతో కలిసి ఉన్న పాత రేషన్ కార్డుల్లో వారి పేర్లు తొలగిస్తేనే కొత్త రేషన్ కార్డులు మంజూరు అవుతాయని స్థానిక తహసీల్దారు కార్యాలయాల్లో పేరును తొలగించుకునే అవకాశం ఉండడంతో వారి పేర్లను పాత రేషన్ కార్డులో నుంచి తొలగించుకున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను జాప్యం చేస్తూనే వచ్చింది. ఇదిలా ఉండగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రకటించడంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువత సంతోషించేలోపే పథకానికి అర్హతగా ఆధార్ కార్డు స్టడీ సర్టిఫికెట్స్ తోపాటు రేషన్ కార్డులో పేరు కూడా ఉండాలనడంతో వారు అయోమయానికి గురవుతున్నారు. మీసేవ కేంద్రాలకు వెళ్లి గత రెండు రోజులుగా దరఖాస్తులు చేసే క్రమంలో రేషన్ కార్డులో పేరు లేనందున వారి యొక్క దరఖాస్తు స్వీకరించబడడం లేదు దీంతో అర్హత ఉన్నప్పటికీ నిరుద్యోగ యువతకు నిరాశ ఎదురవుతోందని కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసే విధంగా వ్యవహరిస్తుందనేది అర్థమవుతుందని బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్ అన్నారు. మొదటగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి ఆ తరువాత రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి పొందుతామని ఎదురు చూస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువత ఇప్పుడు వారి దరఖాస్తులు తీసుకోక పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు తీసుకునే విధంగా సైట్ లో మార్పులు చేసి వెసులుబాటు కల్పించాలని ఆయన అన్నారు.

## చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు

### రిఫ్రిజిరేటర్ బహుకరణ



**మంగపేట, మార్చి 9(నవభూమి ):**మంగపేట ఉన్నత పాఠశాలకు 1996-97 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాదాపు 30 వేల విలువైన రిఫ్రిజిరేటర్ ను బుధవారం బహుమతిగా అందజేశారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోదెం మేనక వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పదవతరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నుల పంపిణీ



**మంగపేట, మార్చి 19(నవభూమి ):**మంగపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జవంగుల రవీందర్ వారి తండ్రి జవాంగుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లను మరియు పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యా యురాలు పోడెం మేనక మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు తెలియచేస్తూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.

## సజావుగా సాగుతున్న ఇంటర్ పరీక్షలు

### సాంఘిక సంక్షేమ కళాశాలలో ఇంటర్ పరీక్ష సరళిని పరిశీలించిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్, రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 19** పట్టణంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష తీరును బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ ప్రతీ గదిలో పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసీ విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి,పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సెంటర్లో ఏర్పాటుచేసిన మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డిఐఈఓ జితేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు



### స్ఫూర్తి సొసైటీ,నెబ్రాస్కా తెలుగు సమితి సహకారంతో పదవ తరగతి

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ







**మహబూబాబాద్ టౌన్ మార్చి 19, నవభూమి:** స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (అమెరికా) ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ లోని జెడ్పిహెచ్ఎస్ ఈదుల పూసపల్లి పాఠశాల, కెజిబివి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. మొత్తం 89 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, షార్పనర్స్, స్కేల్స్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఈదుల పూసపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వీరయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, టై-బెల్టులు అందజేస్తోందని తెలిపారు. ఇప్పుడు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేయడం ద్వారా వారికి నూతనోత్సాహాన్ని కలిగించిందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సంస్థ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని, ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, వారి ఉన్నతికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, కెజిబివి హెచ్ఎం భవాని, ఉపాధ్యాయులు గొర్రె శ్రీనివాస్, బి. కోటయ్య, ఎస్. రాంమోహన్, సూర్య ప్రకాష్, స్వప్న, కవిత, చాంప్లా నాయక్, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడుగుల బతుకులు మార్చేది ఈ రాష్ట్ర బడ్జెట్

◆ కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య



**కాటారం,మార్చి 19 నవభూమి ప్రతినిధి:** బుధవారం రోజున అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ నీ ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టారు. రాష్ట్ర బడ్జెట్ అక్షరాలా మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల అరవై ఐదు కోట్లుగా నిర్ణయించారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఏర్పడినా తరువాత కూడా పేద ప్రజల సంక్షేమం కొరకు ఇంత భారీ మొత్తం లో నిధులు ఇవ్వడం మొదటిసారి అని,ఈ బడ్జెట్ తో రైతుల అభ్యున్నతి కొరకు ,బడుగు బలహీన వర్గాల ప్రజలు,మహిళల ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ బడ్జెట్ తో రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి తో ముందుకు దూసు కెళ్తుందని అన్నారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయనికి 24439 కోట్లు,ఎస్సి సంక్షేమానికి40232 కోట్లు, వైద్య రంగానికి 12393 కోట్లు, బీసీ సంక్షేమానికి 11405 కోట్లు,మైనారిటీ సంక్షేమానికి3591 కోట్లు నిధులు కేటాయించి నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కు,బట్టి విక్రమార్క కు ధన్యవాదములు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్,బూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్ యాదవ్,గడ్డం కొమురయ్య యాదవ్, బీరెల్లి మహేష్, మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 19, నవభూమి:** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ చట్టం - 2023 (భారతీయ నాగరిక సురక్షా సంహిత) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. జిల్లా పరిధిలోని 15 పోలీస్ స్టేషన్ల పరిధిలో 46 పరీక్షా కేంద్రాల్లో 8,194 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా ఉండకూడదని సూచించారు. అదే విధంగా, సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డీజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని ఎస్పీ తెలిపారు. పరీక్ష సమయంలో పరిసర ప్రాంతాల్లోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులను మూసివేయాలని సూచించారు. పరీక్షలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించారని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



# ఆడపిల్లల ఆరోగ్యానికి పరిరక్షణ ధ్యేయం

### ప్రత్యేక శ్రద్ధ ,చొరవతో ప్రతి కేజీబివిలకు జిల్లా కలెక్టర్ ఇన్సినిరేటర్లను అందజేత



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 19** ఆడపిల్లల ఆరోగ్యానికి ప్రభుత్వం పరిరక్షణ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.వందలాది మంది బాలికలు ఉన్న సంస్థల్లో వారు ఉపయోగించిన శానిటరీ న్యాప్కిన్స్‌ను తొలగించి.ఆప్రాంతాన్ని శుభ్ర పరచడం పెద్దసవాలుగా మారిందని వీటిని తొలగించడం, శుభ్రపరచడంలో కొంచెం ఆలస్యం జరిగినా, ఆరోగ్య, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.ఇలాంటి సమస్యలు తలేత్తకూడదని జిల్లా కలెక్టర్ భావించి..ప్రతీ కేజీవీబీకి ఇన్సినిరేటర్లను అందించారు ఒక్కోటి 21,000 వేల రూపాయల విలువ చేసే ఈ హైక్వాలిటీ ఇన్సినరేటర్లు. రోజుకు 100 నాప్కిన్స్ను బర్న్ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాయి.దీని వల్ల నాప్కిన్స్ నిర్వహణ తేలికగా అయిపోతుందని,ప్రతీ కేజీవీబీకి ఇన్సినరేటర్లను అందించినందుకు డిఈఓ,జిసిడిఓ,విద్యార్థులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్కి కృతజ్ఞతలు తెలియ జేశారు.

# నిరుద్యోగ బీసీ యువతి యువకులకు ఉచిత డ్రైవింగ్ కోర్సులో శిక్షణ

### జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి,బి.రవీందర్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 19** తెలంగాణ వెనుకబడిన తరగతులసహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, హైదరాబాద్ ద్వారా నిరుద్యోగ బి.సి. యువతీ యువకులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హాకింపేట్ హైదరాబాద్ నుండి ఉచిత డ్రైవింగ్ కోర్సులో(హెవీ మోటారు వాహనం) (తేలిక పాటి మోటారు వాహనం) శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానించుచున్నదని ఈయొక్క అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి,బి.రవీందర్ తెలిపారు.ఈ డ్రైవింగ్ హెచ్ఎంవి, ఎల్ఎంవి శిక్షణ కాలం వ్యవధి 38 రోజులు(అనగా304 గంటలు )ఈశిక్షణ పూర్తయిన తర్వాత, సంబంధిత రవాణా సంస్థ అర్హత కలిగిన అభ్యర్థులకు పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుందనీ తెలిపారు. అభ్యర్థులకు ఉచిత భోజన%శీ%తో పాటు వసతి సౌకర్యం హకీంపేట, హైదరాబాద్ లోని టీఏ,జడ్ఎస్టీసీ,(టీజీఆర్టిసి) ద్వారా అందించబడుతుందనీ తెలిపారు.అర్హత ప్రమాణాలు(ఎల్ఎంవి)(1) వయస్సు కాలం: 18 నుండి 45 సంవత్సరాల (ఎల్ ఎం ఎం) కొరకు అన్నారు.20నుండి45 సంవత్సరాల వరకు హెచ్ఏంవి కొరకు అన్నారు.(2) విద్యార్హతకు:8వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి(3).పత్రాలు/సర్టిఫికెట్లు తప్పని సరి:(1) ఆధార్ కార్డు, (2) కుల ధృవీకరణ పత్రం, (3) ఆదాయ ధృవీకరణ పత్రం ((గ్రామీణ ప్రాంతం: రూ1.50లక్షలు, పట్టణ ప్రాంతం రూ.2.00 లక్షలు - ఒక సంవత్సరం క్రితం సర్టిఫికేట్), (4) 3 పాస్ పోర్ట్ ఫోటోలు (5)ఎల్ఎంవి లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) - ఎల్ఎంవి అభ్యర్థులకు హెచ్ఎంవి లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్)హెచ్ఎంవిఅభ్యర్థులకు తెలిపారు..కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన నిరుద్యోగ బీ.సీ యువతియువకులు,ట్రాన్స్ జెండర్ అభ్యర్థులు దరఖాస్తు పత్రాలను జనగామ జిల్లా బి.సి. అభివృద్ధి కార్యాలయానికి పని వేళలో చివరి తేదీ 15మార్చ్-2025 నుండి 31-మార్చ్-2025 సాయంత్రం 5.00 గం: వరకు పూర్తి సర్టిఫికెట్లు సమర్పించవలసిందిగా కోరడమైనది.ఈసదవకాశాన్నినిరుద్యోగులు వెనుకబడినతరగతుల యువతీయువకులు, ట్రాన్స్ జెండర్లువినియోగించుకోవాలసిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలిపారు.

### తెలంగాణ రాష్ట్రం అవలంభించిన కులగణన

# యావత్తు భారతదేశానికే ఆదర్శం

- ముఖ్యమంత్రికి మంత్రులకు పాలాభిషేకం చేసిన నాయకులు



**మంగపేట, మార్చి 19(నవభూమి ):**రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు పైడాకుల అశోక్ సూచనల మేరకు, మంగపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోద ముద్ర తెలిపిన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన పాలాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పిస్తూ, అసెంబ్లీ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గౌరవ శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భముగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన యావత్తు భారత దేశానికే ఆదర్శం అని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వపాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, కులాల ప్రకారం కుల గణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి మేమెంతో మాకంత అనే విధంగా కచ్చితంగా ఏకగ్రీవ తీర్మానం ఆమోదం పొందడం పట్ల సంతోషం వ్యక్త పరుస్తున్నాం అని అన్నారు ఈకార్యక్రమంలో మండల%శీ% లోని జిల్లా నాయకులు , మండల నాయకులు,మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో

# 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

- పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి నవభూమి మార్చ్ 19** తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు విద్యా,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలిపిన సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల.యశస్వినిరెడ్డి,కాంగ్రెస్ పార్టీఇంచార్జి హనుమాండ్ల.ఝాన్సీరాజేందర్ రెడ్డిల చిత్రపటాలకుక్షీరాభిషేకంతోస్వీట్లను అందజేసి సంబురాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ అవకాశాలను కల్పించి, తీసుకొచ్చిన బిల్లు చరిత్రాత్మక నిర్ణయం అని ,కాంగ్రెస్పార్టీ బీసీలకు కామారెడ్డి బిసి డిక్లరేషన్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకుందని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి బీసీల జనాభాను 56శాతంగా తేల్చారని అన్నారు, ప్రజల సంక్షేమం కొరకు సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డిలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు, ఈకార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్యా భాస్కర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీలు గడ్డం.యాకసోమయ్య,కారుపోతులశ్రీనివాస్,పాలక ర్తిమాజీసర్పంచ్లు గంగు.కృష్ణమూర్తి, వీరంనేని యాకాంతరావు ఒబిసి సెల్ రాష్ట్ర నాయకులు పులి గణేష్, డాక్టర్ మేడారపు సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, ముఖ్య నాయకులు పెనుగొండ రమేష్ పన్నీరు వెంకన్న, చిలువేరు సంపత్, నల్లమాస రమేష్, గాదెపాక ఎల్లయ్య, గుడ్ల వెంకన్న, ఐలయ్య, నీరటి చంద్రయ్య, చింతం వెంకన్న, భూమండ్ల దండయ్య, చిలువేరు బాలరాజు, బాలసాని యాకయ్య గాయాల రవి, కొత్త ఇంద్రా రెడ్డి, కోల వేణు, గుగులోత్ రవి, సంగి వెంకన్న, శైలేంద్ర శ్రీనివాస్, సోమ శ్రీకాంత్, తాళ్లపల్లి వెంకన్న, గుగులోత్ యాకుబ్ భేటి కుమార్, వీరమల్ల వెంకన్న, పులి నాగరాజు లతో పాటు నాయకులు పాల్గొన్నారు

# ఉచితంగా యోగ,ధ్యానంపై శిక్షణ

**భూపాలపల్లి/మహాముత్తారం మార్చి19 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూర్ నగర్ దగ్గర 1000 క్వాటర్స్ లోని వాటర్ ట్యాంక్ పక్కన సింగరేణి శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ప్రతిరోజు ఉచిత యోగ, ధ్యానం నేర్పబడునని సీనియర్ పిరమిడ్ మాస్టర్లు భాగం సీతామాలక్ష్మి, గాజుల సుజాత తెలియజేశారు. సమయం సాయంకాలం 5.00 గంటల నుండి 6 గంటల వరకు ధ్యానం, 6.00 గంటల నుండి 7 గంటల వరకు యోగ నేర్పబడునని తెలియజేశారు. కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆసక్తిగల యోగా మరియు ధ్యానం మాస్టర్ లు హాజరు కాగలరని జిల్లా పిరమిడ్ సొసైటీ ఉపాధ్యక్షురాల్లు గాజుల సుజాత, భాగం సీతామాలక్ష్మి తెలియజేశారు. పూర్తి వివరాల కొరకు 9000184840, 6304165970 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



# పలు బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

## పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి మార్చి 19** జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలను సందర్శించి, అనారోగ్యం, మరణాల కుటుంబాలను,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసి,అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా..పెద్దతండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ సుధాకర్ నాయక్ ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కోలుకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కౌడగాని సోమయ్య కుటుంబాన్ని పరామర్శించి,బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమండ్ల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా బాధితున్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అప్పిరెడ్డి పల్లి గ్రామంలో పులిగిల్ల రామ నరసయ్య మృతిచెందగా, బాధిత ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలి సేవలను ప్రశంసించారు.

# వందశాతం పన్నుల వసూళ్ళకు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్లండి

## నిర్లక్ష్యం వహింకాకుండా ఆస్తి పన్నును మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 19** వంద శాతం పన్నుల వసూళ్లకు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్ళండనీ, నిర్లక్ష్యం వహించకుండా ఆస్తి పన్నును మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్పై మున్సిపల్ కమిషనర్, ఆర్ఓ,బిల్ కలెక్టర్, వార్డ్ ఆఫీసర్లుతో కలెక్టర్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలిసి బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోజుకి ఎన్నిగంటలు పన్ను వసూళ్లకు కేటాయిస్తున్నారనీ,ఎన్నిఇల్లుతిరుగు తున్నారు,ఎంత టార్గెట్కి ఎంత వసూలు చేస్తున్నారనీ. ఎంత మందికి డిమాండ్ నోటీస్లు ఇచ్చారనే తదితర అంశాల మీద క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు టాక్స్ కట్టని వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని అడిగి తెలుసుకున్నారు నూరుశాతం ఆస్తి పన్ను వసూళ్లే లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేయాలనీ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.నేటి నుంచి పన్ను వసూళ్లల్లో పురోగతి కనపడక పోతే సహించేది లేదన్నారు ఆస్తి పన్ను బకాయిపడిన వారి నుంచి పన్నువసూలుకు ప్రత్యేకచర్యలుతీసుకోవాలన్నారు రోజు వారీగా లక్ష్యాలను నిర్ధారించుకుని..ఆ లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలని తెలిపారు.ఆస్తి పన్ను బకాయిదారులపై మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్యలు తప్పవన్నారుఅనంతరం...నీటి పన్ను,ట్రేడ్ లైసెన్స్ లక్ష్యం ఎంత ఉంది...ఇప్పటివరకు ఎంత చేశారు అని మున్సిపల్ కమిషనర్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు




# రేపే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



**కాటారం,మార్చి 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి(కె) లో రేపు ఉదయం 10.30 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని సంఘం సీఈఓ ఎడ్ల సతీష్ ఒక ప్రకటనలో తెలియ జేసాడు.కావున సంఘం డైరెక్టర్ లు,గ్రామాల రైతులు సకాలంలో హాజరు కాగలరని కోరారు.

# నిరుద్యోగులు రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులకు ఆహ్వానం

## జిల్లా గిరిజన సంఘం యూత్ అధ్యక్షుడు ఆలోత్ రూబీన్ నాయక్



**మహాముత్తారం మార్చి19 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి మండలంలోని నిరుద్యోగులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు ఆలోత్ రూబీన్ నాయక్ అన్నారు. ఈ పథకంలో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. దీనిలో కనీసం 60 శాతం నుండి 80 శాతం సబ్సిడీ అందించనుందని ప్రతినిరుద్యోగి దరఖాస్తు చేసుకొని ఈ పథకాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. నిరుద్యోగుల జీవనోపాధికి ఈ పథకం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. పేద ప్రజల కోసం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు రూబీన్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మారపాక వీరమ్మ మృతికి మాజీ వైస్ఎంపిపి చల్లా.సుధీర్రెడ్డి ఆర్థిక సహాయం అందజేత

## స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా. సుధీర్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్ నవభూమి మార్చి 19** : స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామం 7వ వార్డులో మారపాక వీరమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బుధవారం మృతురాలి కుటుంబసభ్యులైన కుమారులు మారపాక ప్రభుదాస్, రమేష్, సుధాకర్లను పరామర్శించి5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు.ఈకార్య క్రమ%శీ%లో మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, ప్రభాకర్, సంపత్, శ్రీధర్, మల్లేశం, రొయ్యల దుమయ్యా, రాంచందర్, ఐలోని కిరణ్, బొంకూరు వెంకటయ్య,యాదగిరి, మారపాక ఎలియాతదితరులుపాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నుల పంపిణీ



**కాటారం,మార్చి 19 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామ నివాసి అయిన తోట రాజు వారి మేనమామ కీర్తిశేషులు తోట సమ్మయ్య జ్ఞాపకార్థం,బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో పదవ తరగతి పరీక్షలు వ్రాయ బోతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని అలాగే జీవితంలో మంచి ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరుకుంటూ వారికి ఎగ్జామ్ పాడ్ లు, పెన్నులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్యాడ్స్ పెన్నులు పాఠశాల ఉపాధ్యాయుడు బొళ్ళం సతీష్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించాను.తోట రాజు కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం తరపున,ఉపాధ్యాయుల తరపున,విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

# కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకుంటారు

## తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లింగమూర్తి




**స్టేషన్ ఘన్పూర్ నవభూమి, మార్చి 19** : విద్యార్థినీ విద్యార్థులు చదువును కష్ట%శీ%తో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవచ్చని తాటికొండ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి అన్నారు.స్టేషన్ ఘందౌర్సిబి మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసందర్బంగా విద్యార్థిని, విద్యార్థులు విద్య బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులతో అనుభవాలను పంచుకున్నారు. ఉపాద్యాయులు నేర్పి న క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి జీవిత%శీ%లో స్తిరపడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి 10వ తరగతిపరీక్షల్లో అత్యధిక మార్కులను సాధించి పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని ఉపాద్యాయులు ఆకాంక్షించారు.ఈకార్య క్రమంలో ఉపాద్యాయులు రుద్ర,రంజిత్ కుమార్,మురళీ, ఫిజికల్ డైరెక్టర్ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి,రుద్రమ దేవి, శ్రీనివాస్, రవీందర్,శ్రీనివాస్,సలావుద్దీన్, వీరబ్రహ్మం ,కృపమ్మ,జగదీశ్వర్,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు

**హనుమకొండ నవభూమి :** కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదని అన్నారు. అందుకే చర్చలేని సమయంలో, బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని చెప్పారు. ఇవాళ(మంగళవారం) హనుమకొండలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రులు పాల్గొన్నారు. దేవాదుల ఫేస్-3 పంప్‌హౌస్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించడానికి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని తెలిపారు. కమీషన్ల కోసం,శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు..